News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :133 | ఖమ్మం | సోమవారం, జూలై 1, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 'ప్రైవేటు' దోపిడీ




వివరాలు 2లో..

## ప్రైవేట్ స్కూళ్లో యూనిఫామ్ పుస్తకాల పేరుతో దోపిడీ



సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పుస్తకాలు,ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తోంది.వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే మోజులో నానా అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు.విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు. పాఠశాలలకు ఆట స్థలం కాని కనీస మౌళిక వసతులు గాని లేవు.విద్యాశాఖ అధికారులు ముడుపులు తీసుకొని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తుండటంతో ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అలాగే నడుస్తున్నాయి.ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు,యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విదంగా దోపిడీ చేస్తున్నారు.ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి రూ.4వేల నుంచి రూ.8వేలు వరకు పుస్తకాల కోసం,యూనిఫాంకు రూ.4 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

- నోటీస్ బోర్డులో కనపడని ఫీజు వివరాలు
- ప్రైవేట్ స్కూల్స్ లో కనబడని నియమ నిబంధనలు
- ప్రైవేటు పాఠశాలల తీరు నియంత్రించే వాళ్ళు ఎవరు..?ఎక్కడ...?
- పెన్ -పెన్సిల్ తప్ప అన్ని స్కూల్లోనే తీసుకోవాలా...?



# తెలంగాణ ఏర్పాటులో డీఎస్ పాత్ర కీలకం..

- గాంధీ కుటుంబానికి ఆయన ఎంతో ఆత్మీయుడు
- నిజామాబాద్‌లో నివాళులర్పించిన సీఎం రేవంత్
- అధికార లాంఛనాలతో డీఎస్ అంత్యక్రియలు
- నిబద్ధత గల నాయకుడిని కోల్పోయాం.. గాంధీ కుటుంబానికి ఆత్మీయుడిగా గుర్తింపు పొందారు: సీఎం రేవంత్
- జన హృదయ నేతకు అశ్రునయనాలతో అంత్యక్రియలు

సీకే న్యూస్ హైదరాబాద్ :కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేత డీఎస్ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయన సామాన్య కార్యకర్త నుంచి పీసీసీ అధ్యక్షుడి వరకు ఎదిగారని, కష్టపడి పని చేశారని చెప్పారు. ధర్మపురి శ్రీనివాస్ మరణంతో కాంగ్రెస్ పార్టీ ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయినట్లందన్నారు. ఆదివారం ఆయన నిజామాబాద్‌లో డీఎస్ పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆయన కుమారులైన సంజయ్, నిజామాబాద్ ఎంపీ అర్వింద్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో డీఎస్ పాత్ర ఎనలేనిదన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 2004లోనే తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతపై సోనియాగాంధీకి చెప్పారని గుర్తుచేశారు. ఆయన వివరించడం వల్లే సోనియా కరీంనగర్ సభలో తెలంగాణపై మాట్లాడారన్నారు. ఆ తర్వాత రాష్ట్ర కల సాకారమైందని రేవంత్ తెలిపారు. కొన్ని అనివార్య పరిస్థితుల్లో పార్టీకి దూరమైన ఆయన్ను పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఎదురైనప్పుడు సోనియాగాంధీ ఆత్మీయంగా పలకరించారన్నారు. పార్టీలో లేకపోయినా డీఎస్ మనవాడని సోనియా చెప్పారని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం



- సంపద సృష్టిస్తాం సంపదను ప్రజలకు పంచుతాం
- మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం
- ఖమ్మంలో స్తంభాద్రి ఆసుపత్రిని ప్రారంభించిన డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క
- మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వివరాలు 2లో..

# పింఛన్ల పండగ నేడే అవ్వాతాతల చేతికి 7 వేలు

## ఉదయమే లబ్ధిదారుల ఇళ్ల వద్ద పంపిణీ



టీడీపీ కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్ల పంపిణీలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతోంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్కో పెన్షన్‌దారుకు నెలకు రూ.4 వేలు ఇవ్వనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ 4 వేలతో పాటు గత మూడు నెలలకు 3 వేలు (నెలకు 1000) బకాయి కలిపి ఒకేసారి 7 వేలు అందజేయనుంది. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా నెలకు 4 వేల పెన్షన్ గత 3 నెలల 3 వేలు కలిపి ఒకేసారి 7 వేలు
రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగుల పంపిణీ

సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా సోమవారం లబ్ధిదారులకు పెంచిన పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. మొత్తం 1,20,097 మంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదటిరోజే చాలావరకు పెన్షన్లు పంపిణీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, కళాకారులు, డప్పు కళాకారులు, ట్రాన్స్‌జెండర్లు వంటి వారికి ఇకపై ప్రతినెలా రూ.4 వేలు పెన్షన్ ఇవ్వనున్నారు. దివ్యాంగులకు రూ.3 వేల నుంచి ఒకేసారి రూ.6 వేలకు

వివరాలు 2లో..

## బీజేపీ, కేసీఆర్ ఒక్కటే.. పోరాటాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే



సీకే న్యూస్ హైదరాబాద్ : బీజేపీ, కేసీఆర్ రెండు ఒక్కటేనని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కేసీఆర్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ మహా సభలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మా ట్లాడుతూ..

వివరాలు 2లో..

# వర్షం.. రైతుల్లో హర్షం!



రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వానలు.. పత్తి, కంది తదితర పంటలకు ఊపిరి

హైదరాబాద్‌లోనూ మోస్తరు వర్షం

నేడు, రేపు తేలికపాటి వర్షాలు

వివరాలు 2లో..

# బీఆర్ఎస్ చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తోంది

- వంద రోజుల్లోనే కాంగ్రెస్ సర్కారుపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత కనిపిస్తోంది: బండి సంజయ్
- తెలంగాణ సర్కారుపై బండి సంజయ్ ఫైర్
- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా పయనిస్తోందని విమర్శలు
- బీజేపీ ఎమ్మెల్యేలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం దుర్మార్గం అని వ్యాఖ్యలు
- కేంద్రం కూడా అదే విధంగా చేస్తే కాంగ్రెస్ ఎంపీల పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్న



వివరాలు 2లో..

# పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన అంతర్జాతీయ నిపుణులు

- పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన అమెరికా నిపుణులు
- ఆదివారం ఉదయం ప్రాజెక్టు సందర్శన
- ప్రాజెక్టు డిజైన్ తో పాటు ప్రస్తుత పరిస్థితిపై అధ్యయనం డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాం, గైడ్ బండ్‌ల పరిశీలన



వివరాలు 2లో..

# ప్రైవేట్ స్కూల్లో యూనిఫామ్ పుస్తకాల పేరుతో దోపిడీ

**ప్రైవేటు పాఠశాల నియంత్రించే వాళ్ళు ఎవరు..?ఎక్కడ...?**

**ఫీజు నోటీసు బోర్డులో నమోదు చేయాలి**

ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ఫీజులు ఏ క్లాస్ కు ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి.కానీ విద్యార్థి సంఘాలు పదే పదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.ఫీజులు వసూలుతోపాటు పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే ఉంటారా వేచి చూడాలి.

**ప్రైవేట్ స్కూల్స్ లో కనపడని నిబంధనలు**

ప్రైవేటు పాఠశాలలు కొన్ని నిబంధనల ప్రకారం నడవడం లేదు.పాఠశాలలకు మైదానాలు ఉండవు,రిజిస్ట్రేషన్ కోసం ఎక్కడో మైదానం చూపిస్తారు.అది ఎక్కడుందో విద్యార్థులకు ఎప్పటికీ తెలిసే పరిస్థితి ఉండదు.రోడ్డు పక్కనే విద్యా సంస్థలు నడుపుతూ విద్యార్థులను శబ్ద కాలుష్యానికి గురి చేస్తున్నారు.చాలా స్కూళ్లలో ఫైర్ సేఫ్టీ కూడా ఉండడం లేదు.ఉన్నా నామమాత్రమేనని పాఠశాలలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.పిల్లల తల్లిదండ్రులని అడిగితే మా పిల్లలు స్కూల్లో చదువుతారు.కాబట్టి కానీ ఎవరి మీద కంప్లైంట్ ఇవ్వలేమని,మా పిల్లలు చదువులో స్కూల్లో ఇబ్బంది పడతారని భయపడి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం




**ఖమ్మం, జూన్ 30:** రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి, ఖమ్మం పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం మధిర నియోజకవర్గంలోని చింతకాని, మధిర మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఉపముఖ్యమంత్రి మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారెంటీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్ర సంపద రాష్ట్ర ప్రజలకు చెందాలని తమ ప్రభుత్వం ఈ గ్యారెంటీలను తీసుకువచ్చిందని అన్నారు. గత దశాబ్ద పాలనలో అప్పుల పాలైన తెలంగాణను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కిస్తున్నామని చెప్పారు. సంపదను సృష్టించి, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఆర్థికంగా ఎదగడానికి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అప్పగించామన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయబోతున్న మీ సేవ సెంటర్ల నిర్వహణ కూడా మహిళలకు అప్ప చెప్తామని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కొరకై తమ ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు.

**ఆసుపత్రి ప్రారంభం, అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7 గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు చేరుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఉదయం 11గంటలకు ఆర్‌సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్‌ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి మూడవ అంతస్తులో క్యాత్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. అక్కడి నుంచి చింతకాని మండలం గాంధీనగర్ కు చేరుకొని రూ.175 లక్షలతో గాంధీనగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మధిర మండలం వంగవీడు గ్రామానికి చేరుకొని రూ. 30 కోట్లతో బోనకల్లు- అల్లపాడు- వంగవీడు గ్రామాల వరకు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. చిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 285 లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకొని రూ. 275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను-సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం మాటూరు గ్రామానికి చేరుకొని రూ. 500 లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారి ద

పొడవున ఆయా గ్రామాల ప్రజలు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు ఘనంగా స్వాగతం పలికారు. ఉపముఖ్యమంత్రి పర్యటనలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎస్ఇ పిఆర్ చంద్రమౌళిశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పి.ఆర్. ఇఇ వెంకటరెడ్డి, మిషన్ భగీరథ ఇ ఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షం.. రైతుల్లో హర్షం!

రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అరకొర వానలతో అవస్థలు పడుతున్న అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వర్షాధార పంటలైన పత్తి, జొన్న, మొక్కజొన్న, కంది పంటలు తిరిగి జీవం పోసుకుంటున్నాయి. సాగు పనులు ఊపందుకోనున్నాయి. ఆదివారం ఉమ్మడి రంగారెడ్డి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌తో పాటు హైదరాబాద్‌లో వానలు పడ్డాయి. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో అత్యధికంగా 7.2, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో 6.9, ఆసిఫాబాద్ జిల్లా జైనూరులో 5.7, వికారాబాద్ జిల్లా తాండూరులో 5.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతోంది. రహదారులపై వరద నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారీ వర్షం కురిసింది. తాండూరు మునిసిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వరద నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఖమ్మం, కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాల్లో రోజంతా ముసురు పట్టడంతో జనం ఇళ్లకే పరిమితమయ్యారు. పలు జిల్లాల్లో ముసురులోనే రైతు కూలీలు మొక్కజొన్న, పత్తి తదితర పంటల్లో కలుపు తీత పనులు చేపట్టారు.

మణుగూరు, ఇల్లెందు, కొత్తగూడెం సింగరేణి ప్రాంతాల్లో భారీ వర్షంతో సింగరేణి ఓపెన్‌కాస్టు గనుల్లో వర్షపునీరు నిలిచిపోవడంతో సుమారు 50 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. ములకలపల్లి నుంచి అన్నపురెడ్డిపల్లి గ్రామానికి పాములేరువాగుపై డైవర్షన్ రోడ్డు వరద నీటితో కొట్టుకపోవడంతో రెండు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భారీ వర్షం కారణంగా పాత కలెక్టరేట్ చౌరస్తా, రైల్వేస్టేషన్ చౌరస్తా, రైల్వే కమాన్ తదితర ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు స్థాయిలో వర్షాలు కురిశాయి. ఆ జిల్లాలోని కుంటాల, పొచ్చెర, గాయత్రి, కనకాయి జలపాతాలు వరద నీటితో పరవళ్లు పెడుతున్నాయి. ఆదివారం సెలవు దినం కావడంతో జలపాతాల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకొని ఉన్న వాయవ్య బంగాళాఖాతంపై ఉన్న ఆవర్తనం తూర్పు ఝూర?ండ్, దాని పరిసరాల్లో సగటు సముద్రపమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని పేర్కొంది.

**మేడిగడ్డకు కొనసాగుతున్న వరద**

మహదేవపూర్ రూరల్: మేడిగడ్డ బ్యారేజీకి వరద ఉధృతి కొనసాగుతోంది. మానేరు, గోదావరి నదుల నుంచి వచ్చే నీటితో మేడిగడ్డ బ్యారేజీకి ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతూ వస్తోంది. ఆదివారం 14,050క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా... ఫ్రీఫ్లో పద్ధతిన వచ్చిన నీటిని వచ్చినట్లే వదిలేస్తున్నారు. కుంగుబాటుకు గురైన బ్లాక్-7లో తాత్కాలిక మరమ్మతులు పూర్తయ్యాయి. బ్యారేజీకి దిగువన అప్రోచ్‌రోడ్లను పూర్తిగా తొలగించారు. ఎగువన తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కాఫర్‌డ్యాం వరద వస్తే కొట్టుకుపోతుందనే ఉద్దేశంతో వదిలేసినట్లు తెలుస్తోంది. పగుళ్లు తేలిన పిల్లర్లకు మరమ్మతులు చేసే అవకాశం లేకపోవడంతో వంతెనపై నుంచి వాటి మధ్యలో సిమెంటు, కాంక్రీటు మిశ్రమాలను నింపుతున్నారు.

# పింఛన్ల పండగ నేడే
# అవ్వాతాతల చేతికి 7 వేలు

**- మొదటి పేజి తరువాయి**

పెంచారు. తీవ్ర అనారోగ్యంతో ఉండే వారికి రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచారు. ఈ విభాగంలో పెన్షన్ పొందే వారు 24,318 మంది ఉన్నారు. పింఛన్ల పెంపువల్ల ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్లు అదనపు భారం పడనుంది. ఒక్క రోజులో రూ.4408 కోట్లు పంపిణీ చేయనున్నారు. గడచిన మూడు నెలలకు కలిపి పెంచిన మొత్తం ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.1,650 కోట్లు అదనపు భారం పడనుంది. గత ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీకి నెలకు రూ.1,939 కోట్లు ఖర్చుయ్యేది. చంద్రబాబు ప్రభుత్వం ప్రతి ఏటా పింఛన్ల కోసం రూ.34 వేల కోట్లు ఖర్చు చేయనుంది.

**పండుగ వాతావరణం**

మూడు నెలల బకాయితో కలిపి ఒకేసారి రూ.7 వేలు పెన్షన్ ఇస్తుండటంతో అవ్వాతాతలు సంబరపడుతున్నారు. పెన్షన్ల పంపిణీని పండుగలా నిర్వహించేలా రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాజకీయ నేతలు ఈ పండుగను నిర్వహిస్తున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టగానే ఐదు హామీలపై మొదటి ఐదు సంతకాలు చేసిన చంద్రబాబు వాటి అమలుకు శ్రీకారం చుట్టారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే పెన్షన్లు పంపిణీకి శ్రీకారం చుట్టారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికల సమయంలో సచివాలయ ఉద్యోగులకు పెన్షన్ల పంపిణీ బాధ్యత అప్పగించకుండా అకౌంట్లలో జమచేసి పెన్షన్‌దారులను ఇబ్బందులు పెట్టారు. 1.26 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నప్పటికీ అప్పట్లో అధికారులు అంగీకరించలేదు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పకడ్బందీగా పెన్షన్ల పంపిణీ చేపట్టవచ్చని నిరూపించేందుకు కూటమి సర్కార్ చర్యలు ప్రారంభించింది.

**రూ.75తో ప్రారంభం**

ఒకప్పుడు రూ.75తో ప్రారంభమైన సామాజిక పెన్షన్ ఇప్పుడు ఏకంగా రూ.4 వేలకు పెరిగింది. పెన్షన్ పెంపుపై ప్రతిసారీ టీడీపీ ప్రభుత్వమే చొరవ తీసుకుంది. మొదట్లో ఎన్టీఆర్ రూ.75తో పెన్షన్ ప్రారంభించారు. తర్వాత వైఎస్ హయాంలో రూ.200 చేశారు. 2014లో చంద్రబాబు ఐదు రెట్లు అంటే రూ.1000కు పెంచారు. 2019 ఎన్నికలకు ఆర్నెల్ల ముందు పెన్షన్ మొత్తాన్ని రూ.2 వేలకు పెంచారు. వైసీపీ సర్కార్ వచ్చాక ఐదేళ్లలో విడతల వారీగా రూ.3 వేలు చేసింది. టీడీపీ కూటమి ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు ఏకంగా రూ.4 వేలు లభిస్తోంది.

# బీజేపీ, కేసీఆర్ ఒక్కటే.. పోరాటాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే

**- మొదటి పేజి తరువాయి**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అబద్ధాలు చెప్పడంలో ప్రధానమంత్రి మోదీని మించి పోయారని విమర్శించారు. ఎంఎండీఆర్ పేరుతో చట్టం ఏర్పాటు చేసి ఆ గనులను ప్రైవేట్ సంస్థలకు విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఉన్న బొగ్గు గనుల జోలికి వెళ్లమని, కొత్త బొగ్గు గనులను విక్రయించేలా బీజేపీ ఆలోచనలు ఉన్నాయని విమర్శించారు. కిషన్ రెడ్డి మోదీతో మాట్లాడి తెలంగాణలో ప్రైవేట్ వ్యక్తుల చేతిలో ఉన్న గనులను ప్రభుత్వానికి ఇప్పిం చేలా కృషి చేయాలని కోరారు. కేసీఆర్ ఇప్పుడు పోరాటం చేస్తామని చెబుతున్నారని.. పోరాటాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనని చెప్పారు. జూలై 5 వ తేదీన కోల్డ్ బెల్ట్ ని బంద్ చేసి, కలెక్టరేట్లను ముట్టడిచేస్తామని చెప్పారు కూనంనేని.

## ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు
# కలెక్టర్లకు ఫుల్ పవర్స్

**- మొదటి పేజి తరువాయి**

భారత్ ఆరోగ్య మందిరాలు, పీహె చ్సీని ప్రారంభించారు. అనంతరం కొత్తగా బా ధ్యతలు చేపట్టిన మార్కెట్ కమిటీ పాలక వర్గం సన్మానంలో ఆమె మాట్లాడారు. కలెక్టర్లకు జిల్లా లోని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఫుల్ పవర్స్ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చారని, అధికార ప్రతిపక్షం ప్రజా ప్రతినిధులు, నాయకులు అన వసరంగా ఇబ్బంది పెట్టకుండా ప్రజలకు మేలు జరిగేలా పనులు చేయాలని సూచించారు. కొత్త పోడు భూములను కొట్టే ఆలోచన అసలే వద్దని, పాత పోడు భూములను వదలవద్దనీ సూచించారు. తాము రాజకీయాలు పక్కన బెట్టి ప్రజలకు మేలు కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని చెప్పారు.

## పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన
# అంతర్జాతీయ నిపుణులు

వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టుకు జరిగిన నష్టంపై చంద్రబాబు సర్కారు అంతర్జాతీయ నిపుణులతో విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా అమెరికా, కెనడాల నుంచి వచ్చిన జలవనరుల నిపుణులు నలుగురు ఆదివారం ఉదయం ప్రాజెక్టు వద్దకు చేరుకుని, పరిసరాలను పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఇందులో అమెరికాకు చెందిన డేవిడ్ పి పాల్, గెయిన్ ఫ్రాంకో డి సిక్కో, కెనడాకు చెందిన రిచర్డ్ డానెల్లీ, సీన్ హించ్ బెర్గర్ ఉన్నారు. జులై 3 వరకు జరగనున్న ఈ టూర్ లో భాగంగా డయాఫ్రం వాల్, రెండు కాఫర్ డ్యాంలు, గైడ్ బండ్‌లను పరిశీలించి, ప్రాజెక్టు డిజైన్ నుంచి ఇప్పటి వరకు జరిగిన నిర్మాణంపై సమగ్ర అధ్యయనం చేయనున్నారు. తర్వాత పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థలతో కలిసి సమీక్ష జరుపుతారు.

# బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు కాంగ్రెస్ పార్టీ చేయెద్దు

**- మొదటి పేజి తరువాయి**

నిరుద్యోగులను విస్మరించిందనే కారణంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లు ప్రారంభమైనా వాటిలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి 11 వేల పోస్టులకు బదులుగా, 25 వేల పోస్టులతో మెగా డిఎస్సి ప్రకటించాలన్నారు. అలాగే డిఎస్సి ఎగ్జామ్ ను రెండు నెలల పాటు వాయిదా వేసి, నిరుద్యోగులకు ప్రిపేర్ అయ్యేందుకు సమయం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల ప్రభుత్వం అని చెప్పుకొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వారి డిమాండ్లను పరిష్కరించి తన చిత్తశుద్ధి చాటాలని ఆర్ కృష్ణయ్య హితవు పలికారు.

# తెలంగాణ ఏర్పాటులో డీఎస్ పాత్ర కీలకం..

**- మొదటి పేజి తరువాయి**

ఆ సమయంలోనే కాంగ్రెసలో మళ్లీ చేరతానని డీఎస్ అన్నారని.. రాజ్యసభ పదవీ కాలం పూర్తవకుండానే పార్టీలో చేరతానడడంతో ఏవైనా పదవులను ఆశిస్తున్నారా? అని అడిగితే.. తనకు పదవుల మీద వ్యామోహం లేదని డీఎస్ చెప్పారని రేవంత్ గుర్తుచేసుకున్నారు.

తాను చనిపోయినప్పుడు కాంగ్రెస్ జెండా కప్పాలని ఆయన కోరారన్నారు. ఆయన కోరికను నెరవేర్చి, అధికార లాంఛనాలతో అంత్యక్రియలకు ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. 40 ఏళ్ల పాటు పార్టీకి చేసిన సేవలను గుర్తించి నివాళులర్పించామన్నారు. డీఎస్ మరణ వార్త తెలియగానే పార్టీ అగ్రనేత సోనియా, రాహుల్ తమ సంతాపాన్ని తెలియజేశారని చెప్పారు. డీఎస్ జ్ఞాపకార్థం ప్రభుత్వం తరఫున ఏం చేయాలనేదానిపై కుటుంబ సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. డీఎస్ కుటుంబానికి అండగా ఉంటామని రేవంత్ తెలిపారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్‌గౌడ్, జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

డీఎస్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ సంతాపం వ్యక్తం చేశారు. కాగా, ఉద్యోగులకు డి.శ్రీనివాస్ ఇచ్చిన మద్దతును ఎన్నడూ మరచిపోలేమని ఏపీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జన హృదయ నేత డి.శ్రీనివాసకు ప్రజలు అశ్రునయనాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. డీఎస్ అంతిమయాత్ర నిజామాబాద్‌లోని ఆయన నివాసం నుంచి బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రం వరకు సాగింది. అంతిమయాత్రలో డీఎస్ అభిమానులు, శ్రేయోభిలాషులు,ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. అక్కడ ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన చితికి పెద్ద కుమారుడు సంజయ్ నిప్పంటించారు.

## బీఆర్ఎస్ చేసిన తప్పునే కాంగ్రెస్ చేస్తోందిద

**- మొదటి పేజి తరువాయి**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. వంద రోజుల్లోనే కాంగ్రెస్ సర్కారుపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత కనిపిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా పయనిస్తోందని విమర్శించారు. బీజేపీ ఎమ్మెల్యేలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం దుర్మార్గం అని బండి సంజయ్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కూడా అదేవిధంగా కాంగ్రెస్ ఎంపీలకు నిధులు ఇవ్వకపోతే ఏమవుతుందో ఆలోచించండి అని అన్నారు. తమ మంచితనాన్ని చేతకానితనంగా భావించవద్దు అని స్పష్టం చేశారు. అన్ని పార్టీలను సమదృష్టితో చూడాలని రేవంత్ సర్కారుకు హితవు పలికారు. పార్టీ ఫిరాయింపుల్లోనూ బీఆర్ఎస్ కు, కాంగ్రెస్ పార్టీకి తేడా లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పై సొంత ఎమ్మెల్యేలే తిరగబడిన సంగతి కాంగ్రెస్ గుర్తుంచుకోవాలని సూచించారు. ఇక, సింగరేణి గనుల ప్రైవేటీకరణపై కాంగ్రెస్, బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తున్నాయని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హ్యాట్సాఫ్ టీం ఇండియా

● ప్రపంచకప్ విజేత భారత జట్టుకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అభినందనలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,** టీ ట్వంటీ క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్లో దక్షిణా ఫ్రికా పై భారత జట్టు ఘన విజయం సాధించడం పట్ల భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. 17 ఏళ్ల నిరీక్షణ తరువాత టీ ట్వంటీ వరల్డ్ కప్ లో భారత్ విజయం తనకు సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ బృందానికి అభినందనలు తెలిపారు. టీం ఇండియా ప్రపంచ కప్ గెలవడం పట్ల దేశ ప్రజలకు , క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేపటి భవిష్యత్ క్రీడా కారులను మరింత ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని ఆకాక్షించారు...

## దశాదిశ కర్మకు ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ పార్టీ .యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్



**చేగుంట జూన్ 30 ( సికే న్యూస్ ) రిపోర్టర్ కొండి. శ్రీనివాస్:** చేగుంట మండల్ పెద్ద శివనూర్ గ్రామానికి చెందిన మాదారం సత్తమ్మ ఇటీవల మరణించడం జరిగింది , నేడు తన దశాదిశాకర్మకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరమాశించి న చేగుంట కాంగ్రెస్ పార్టీ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్,
ఓబీసీ మండల అధ్యక్షుడు అన్నం ఆంజనేయులు, మండల యూత్ అధ్యక్షుడు మద్దూరి రాజు,.యూత్ అధ్యక్షుడు అప్పల శ్రీనివాస్, ఎర్ర పోచారం, మాదారం ఎల్లం, మాదారం రాజు, మాదారం మహేష్, అన్నం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## అర్ట్ మరియు క్రాఫ్ట్ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి..



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 30:**ఆర్ట్ మరియు క్రాఫ్ట్ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీరెడ్డి ఆదివారం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గురుకుల నోటిఫికేషన్ ద్వారా పరీక్ష జరిగినప్పటికీ ఫలితాలు విడుదల చేయలేదన్నారు.డిఎస్సీ ద్వారా ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేయాలని భావించారు.నిరుద్యోగులకి ఉపాది అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఉద్యోగాల కోసం పోరాటాలు చేస్తున్నారు.విద్యార్థులకు కావలసిన నైపుణ్యం కోసం సరైన వసతి కల్పించాలని కోరుతున్నారు.పరీక్ష లు రాసిన వారికి సకాలంలో ఫలితాలు విడుదల చేసి ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,**పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ గురునాదం మరియు ఏఆర్ఎస్సై అబ్బయ్య ను ఆదివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న గురునాదం మరియు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న అబ్బయ్య. ఈ రోజుతో పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందారు. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పని చేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతి ఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీతో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,ఎస్బి ఎస్సై శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఎండి బలరాం స్ఫూర్తితో మొక్కలు నాటిన సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,**ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా సింగరేణి సిఎండి బలరాం స్ఫూర్తితో మొక్కలు నాటిన సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ పచ్చదనానికి మించిన సంపద లేదు పర్యావరణ ప్రేమికుడు మంగీలాల్. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి)ఎన్ బలరాం నాయక్ స్ఫూర్తితో సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ ఆదివారం నాడు కొండాపురం సి ఎస్ పి రైల్వే ట్రాక్ సమీపంలో విద్యుత్ లైన్ లకు దూరంగా మొక్కలు నాటారు, ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పర్యావరణ ప్రేమికుడు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఎంతో పని ఒత్తిడితో ఉన్నప్పటికీ ఇప్పటికే 20 వేల పైచిలుకు మొక్కలు నాటారని వాటి సంరక్షణ బాధ్యతలు కూడా చూస్తున్నారని ఆయన స్ఫూర్తితో తామంత మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు , మణుగూరు ఏరియా సింగరేణి యాజమాన్యం సహకారంతో త్వరలో స్థానిక జడ్పీ స్కూల్ ఆవరణలో కూడా పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు నాటే కార్యక్రమానికి కార్యాచరణ చేపట్టామని ఆయన విలేకరులకు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ కే గురుమూర్తి, యు శివమకృష్ణ, జి నాగేశ్వరరావు, శ్రీనివాస్ ఎం ట్రైసన్, కే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల ప్రశంసలు పొందిన రోజే తాను చేసే ఉద్యోగానికి గుర్తింపు లభిస్తుంది.

భద్రాచలం ఏ టి డి ఓ నరసింహారావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,** ప్రభుత్వ ఉద్యోగం ఉన్న తర్వాత 61 సంవత్సరాలు వయసు రాగానే పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి తప్పదని విధి నిర్వహణలో ఉన్నంతకాలం తాను చేస్తున్న ఉద్యోగం బాధ్యతగా చేసి అధికారుల ప్రశంసలు పొందిన రోజే తాను చేసే ఉద్యోగానికి గుర్తింపు లభిస్తుందని భద్రాచలం ఏ టి డి ఓ నరసింహారావు అన్నారు.
ఆదివారం ఐటిడిఏ ప్రాంగణంలోని మ్యూజియంలో టి సి ఆర్ మరియు టి ఐ విభాగంలో ఎస్ . సత్యవతి, కార్యాలయం సహాయకురాలు గా విధులు నిర్వహించి ఉద్యోగ పదవీ విరమణ చేస్తున్న సన్మాన కార్యక్రమాని కి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కార్యాలయంలో ఎస్. ఎస్ వెంకటేశ్వర్లు, డైలీ వేజ్ వర్కర్ గా అనంతరం రెగ్యులర్ అటెండర్ గా విధులు నిర్వహించిన తన భర్త చనిపోవడంతో 1998వ సంవత్సరం 11 సెప్టెంబర్ నాడు తన భర్త ఉద్యోగంలో కార్యాలయ సహాయకు రాలుగా టిసిఆర్ అండ్ టి ఐ కార్యాలయంలో నియమించ బడి, అనారోగ్య సమస్యలు ఉన్న వంటిలో సత్తువ లేకున్న, ప్రతిరోజు వచ్చి కార్యాలయం శుభ్రం చేసి అధికారులకు అందరికీ మర్యాదపూర్వకంగా నమస్కరించి, తన పనులు తాను చేసుకుంటూ ఉండేదని ఆయన అన్నారు. ఆమె యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనించి తోటి సిబ్బంది ఆమెకు ఎక్కువ ఇబ్బందులు పెట్టకుండా కార్యాలయం లోనే పనులు చేసుకునే విధంగా సహకరించడం తో ఈ రోజు వరకు తన విధులు సక్రమంగా నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం చాలా సంతోషమని అందుకు సిబ్బందిని కూడా అభినందిస్తున్నట్లు ఆయన తెలుపుతూ ఆమె శేష జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను.

అనంతరం ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న సత్యవతి మాట్లాడుతూ తన భర్త డైలీ వేజ్ వర్కర్ గా పనిచేస్తూ మా కుటుంబాన్ని పోషించే వాడని, నా భర్త చనిపోయే సమయంలో నాకు ఇద్దరు చిన్న పిల్లలని, తను చనిపోవడంతో పిల్లలను చూసుకుంటూ నా భర్త ఉద్యోగం చేసుకునే దానినని, ప్రస్తుతం పెళ్లిళ్లు కూడా చేశానని, 26 సంవత్సరాల సర్వీసు మొత్తం టి సి ఆర్ %ఏ% టి ఐ కార్యాలయంలోనే పూర్తి చేసి ఈరోజు ఉద్యోగ పదవి విరమణ పొందుతున్నానని, నా పరిస్థితిని చూసి అధికారులు కూడా నాకు కష్టమైన పనులు ఏవి చెప్పలేదని, ఇన్ని రోజులు నాకు సహకరించిన అధికారులకు నా తోటి సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.
అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న సత్యవతికి డిడి ట్రైబల్ వెల్ఫేర్, పి ఎమ్ ఆర్ సి, టి సి ఆర్ మరియు టీ ఐ పర్యవేక్షకులు ,సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఏవో కృష్ణార్జున, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్, మరియు వీరాస్వామి, చలపతి, పోషాలు ,సర్వేశ్వర ద్వారా, రమణమూర్తి ,రాములు, ఆమె తోటి మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం అనేది ప్రతి ఒక్కరికి శాశ్వతం కాదు, తప్పనిసరిగా రిటైర్మెంట్ తప్పదు.

● ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్ ) డేవిడ్ రాజ్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరని, కానీ తాను చేస్తున్న ఉద్యోగానికే కానీ పాస్టర్, డాక్టర్, యాక్టర్ కి రిటైర్మెంట్ లేదని, ఉద్యోగంలో చేరినప్పుడే రిటైర్మెంట్ అనేది తప్పదని, ఉద్యోగం చేసినన్ని రోజులు తన విధులు సక్రమంగా నిర్వహించి ప్రజల చేత ,అధికారుల మన్ననలు పొందినప్పుడే చేసిన ఉద్యోగానికి సార్ధకత లభిస్తుందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్ ) డేవిడ్ రాజ్ అన్నారు.
శనివారం రాత్రి ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో ఆదివారం ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగంలో బ్లూ ప్రింట్ ఆపరేటర్ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న నాగభూషణం సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 01 మే 1984 వ సంవత్సరంలో డైలీ వేజ్ వర్కర్ గా ఐటీడీఏ పాల్వంచలో ఉన్నప్పుడు ఇంజనీరింగ్ విభాగములో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి, అంచలంచెలుగా ఎదిగి తన ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన అన్నారు. 40 సంవత్సరాలు సర్వీస్ చేసి ఉద్యోగ విరమణ పొందడం బాధాకరమైన, ఉద్యోగం అనేది ప్రతి ఒక్కరికి శాశ్వతం కాదని, తప్పనిసరిగా రిటైర్మెంట్ తప్పదని, తన శేష జీవితాన్ని తన కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, అలాగే తాను చేసిన కార్యాలయాలలో సిబ్బందికి వారి విధుల పట్ల ఏమైనా సమస్యలు వస్తే తన సహాయ, సహకారాలు అందించాలని ఆయన అన్నారు.
అనంతరం ఉద్యోగ పదవి విరమణ పొందుతున్న నాగభూషణం మాట్లాడుతూ 1984 సంవత్సరం మే 01 తేదీ నాడు పాల్వంచ డివిజన్లో ని ఐటీడీఏ లోని ఇంజనీరింగ్ విభాగములో డైలీ వేజ్ వర్కర్ గా విధులలో జాయిన్ అయి నా యొక్క విధుల్ని సక్రమంగా నిర్వహించానని, నా పనితనాన్ని మెచ్చి అప్పటి అధికారులు 1988 వ సంవత్సరంలో బ్లూ ప్రింట్ ఆపరేటర్ గా ఉద్యోగం ఉన్నతి పొంది అక్కడే పనిచేశానని, 30 డిసెంబర్ 1992 సంవత్సరంలో ఐటీడీఏ భద్రాచలం కు మార్చడం జరిగిందని, అప్పటి నుండి ఇప్పటివరకు నా విధులు సక్రమంగా నిర్వహించానని, కార్యాలయానికి ఎవరు వచ్చినా ముందుగా నాకే సంప్రదించే వారని, కాంట్రాక్టర్లకు కానీ, గిరిజన ప్రజలకు కానీ నాకు తెలిసిన సమాచారం వరకు వారికి తెలియజేసి, వారి పని సులభంగా అయ్యే విధంగా సహకరించే వాడినని, 40 సంవత్సరాల సర్వీసులో నాకు సహకరించిన ఇంజనీరింగ్ అధికారులు, నాతోటి సిబ్బందికి, నా కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఉద్యోగ విరమణ పొందిన తర్వాత నా శేష జీవితాన్ని దేవుని సన్నిధిలో గడుపుతూ, నా శరీరంలో సత్తువ ఉన్నంత వరకు గిరిజన ప్రజలకు మరియు నా తోటి సిబ్బందికి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ తానాజీ , డీఈలు హరీష్, రామ్ రెడ్డి, ఏఈలు, పాస్టర్లు,ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది లక్ష్మణ్, శంకర్, బాపనయ్య, మరియు ఐటీడీఏలోని వివిధ విభాగాల పర్య వేక్షకులు ,సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం తెచ్చినా 3 రైతు వ్యతిరేక చట్టాల పై పోరాటలను తీవ్రతరం చేద్దాం.

● అశోక్ గాయల్ ఏ ఐ కె ఎం ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,**మహబూబాబాద్ పట్టణంలో అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏ ఐ కె ఎం ఎస్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని అమరుడు దేశెట్టి రామచంద్రయ్య ప్రాంగణం (వర్తక భవనం) లో నిర్వహించుకోవడం జరిగింది. కౌన్సిల్ కు ముందుగా పట్టణంలోని...... నుండి సభా ప్రాంగణం వరకు ప్రతినిధులతో ప్రదర్శన నిర్వహించారు. కౌన్సిల్ ప్రారంభంలో అమరవీరులకు సంతాపంగా ఏ ఐ కె ఎం ఎస్ అరుణ పతాకాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి ఎగురవేశారు. అనంతరం జరిగిన కౌన్సిల్ లో ఏ ఐ కె ఎం ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ గాయల్ మాట్లాడుతూ.......
దేశంలో, రాష్ట్రలో నేడు ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని అనేక సంవత్సరాలుగా అఖిలభారత కిసాన్ మజ్దూర్ సభ (ఏ ఐ కె ఎం ఎస్) భూమి, భుక్తి, విముక్తి పోరాటలను నిర్వహిస్తున్నదని ఈ రాష్ట్రంలో వేలాది, వందలాది, ఎకరాల పోడు భూములను కొట్టించి ఆదివాసీలకు, గిరిజనులకు పంచిపెట్టిందని దొరతనానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని ఫారెస్టు అధికారుల ఆగడాలపై ఉద్యమించిందని నిత్య నిర్బంధాలను, చిత్ర హింసలను, అక్రమ కేసులను ఎదిరించి నిలిచి వందలాదిమంది ఎన్ కౌంటర్లలో తమ అమూల్యమైన ప్రాణాలను రాజ్యం బలి తీసుకున్నది ఉరికొయ్యలు - చెరసాలను అవహేళన చేస్తూ దున్నే వాడికే భూమి నినాదాన్ని ముందుకు తీసుకు పోయింది.
గత బీజేపీ ప్రభుత్వ హయాంలో రైతులకు వ్యతిరేకంగా 3 నల్ల చట్టాలను తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వం నేడు ఎన్.డి.ఏ కూటమి పేరుతో మరల అధికారంలోకి వచ్చి కేంద్రంలో ఫాసిస్ట్ పాలనను కొనసాగిస్తున్నాస్తూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగిస్తూ, మేధావుల పై, ఉద్యమకారులపై, మహిళలపై, విద్యార్థులపై, ఆదివాసీలపై కుట్ర కేసులు మోపుతున్నది ప్రశ్నించే గొంతుకుల ను నలిపి వేస్తున్నది. ఆడు నల్ల చట్టాలను తాత్కాలికంగా వాయిదా వేసిన వాటి రద్దుకై పోరాటాలను తీవ్రతరం చేస్తూ ఈ ఫాసిస్ట్ మోడీ పాలనను తుదా ముట్టించాలంటే రైతులు, కూలీలు సంఘటితంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సభలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అరెల్ళి క్రిష్ణ, ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి బి భాస్కర్, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విశ్వనాథ్, పి ఓ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం సరళ, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె మదర్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షుడు సనప పోమయ్య ప్రసంగించారు.
ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర నాయకులు బాణోత్ ఊక్లా, గంగిరెడ్డి, నాయకులు దొంతోజు ఉపెందర్, జిట్టబోయిన రామచంద్రు, కోటక్క, షర్ఫుదీన్, సూరబాక రాంబాబు, సట్ల యాకయ్య, కేస లింగయ్య, కొలిపాక ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ సీఎండీ బలరామ్ కు ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు.

- హైదరాబాద్ లో ప్రదానం చేసిన ప్రముఖ గ్రీన్ మ్యాపుల్ సంస్థ.
- స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటి.. 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను సృష్టించినందుకు గుర్తింపు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,**సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమే కాకుండా అందరిలోనూ పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు తానే స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటి, తెలంగాణలోని 6 జిల్లాల్లో 35 చిన్న అడవులను (మినీ ఫారెస్ట్స్) సృష్టించినందుకు గుర్తింపుగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ కు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ వారు "ట్రీ మాన్ ఆఫ్ తెలంగాణ "అనే ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. శనివారం హైదరాబాద్ లో నిర్వహించిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ - 2024 అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ ఎండీ అశుతోష్ వర్మ, ఎన్టీపీసీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు ఈ అవార్డును అందజేశారు. దేశంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వ రంగ, ప్రైవేట్ రంగ దిగ్గజ కంపెనీలు, అందులోని ప్రభావశీల వ్యక్తులకు గ్రీన్ మ్యాపుల్ వారు ప్రతి ఏడాది ఇటువంటి ప్రోత్సాహక అవార్డులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్.బలరామ్ ఇప్పటికే స్వయంగా 18 వేలకు పైగా మొక్కలు నాటారని, సింగరేణి సంస్థ కూడా ఆరు కోట్లకు పైగా మొక్కలు నాటి పర్యావరణానికి మేలు చేస్తున్న సంస్థల్లో అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు.

సివిల్ సర్వీసెస్ అధికారిగా ఉన్నత స్థాయిలో తీరిక లేకుండా ఉన్నప్పటికీ పర్యావరణ పరిరక్షణ కోసం ఒక్కడే 18 వేల మొక్కలు నాటి 6 జిల్లాల్లో 35 చిన్న అడవులుగా ( మినీ ఫారెస్ట్స్ ) సృష్టించడం దేశంలోనే అత్యంత అరుదని కొనియాడారు.

ఈ సందర్భంగా చైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్న తమ సంస్థ నిబంధనల ప్రకారం పచ్చదనాన్ని కాపాడడం తో పాటు స్వచ్ఛందంగా కూడా పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని, సింగరేణి వ్యాప్తంగా 6 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు. సింగరేణి సంస్థ చేస్తున్న పర్యావరణ హిత చర్యలకు గుర్తింపుగా 2021-22వ సంవత్సరంలో కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీగా సీఎం పి డి ఐ గుర్తించిందని పేర్కొన్నారు.

ప్రతీ అడుగు పచ్చదనం అన్న నినాదంతో సింగరేణిలో మొక్కలు నాటే యజ్ఞాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది వన మహోత్సవం లో మరో 2 వేల మొక్కలు నాటాలని వ్యక్తిగత లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు వివరించారు. దీంతో 20 వేల మొక్కలు నాటినట్లు అవుతుందన్నారు. కంపెనీలో ఈ ఏడాది 40 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. అలాగే పిల్లల్లో చిన్నతనం నుంచే పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు వీలుగా సింగరేణి పాఠశాలల్లో పర్యావరణ సిలబస్ను బోధిస్తున్నామని.. ప్రతీ క్లాస్ లోనూ గ్రీన్ కెప్టెన్లను నియమించి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందిస్తున్నట్లు చెప్పారు.

తనకు అవార్డును ప్రకటించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపిన ఆయన ఈ అవార్డు సింగరేణిలోని పర్యావరణహితులందరికీ చెందుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని పర్యావరణహిత కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ, ఆయిల్ ఇండియా తదితర కంపెనీల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జులై 4న ఖమ్మంలో జరిగే దొడ్డి కొమరయ్య వర్ధంతి సదస్సును జయప్రదం చేయండి.

- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఆవునూరి మధు.



**సీ కే న్యూస్ :**జులై 4న ఖమ్మంలో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలను, భూస్వాములను గడగడలాడించి ప్రజల కోసం ప్రతిఘటన పోరాటంలో అసువులు బాసిన తొలి అమర వీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన కామ్రేడ్ దొడ్డి కొమరయ్య వర్ధంతి సదస్సు పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు దేశంలో పెట్రేగిపోతున్న ఫాసిజానికి వ్యతిరేకంగా, హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నాటి నుండి నేటి వరకు దున్నేవారికి భూమి దక్కకుండా భూస్వాములు రూపం మార్చుకొని వేలాది ఎకరాలను తమ కబంద హస్తాలలో పెట్టుకున్నారన్నారు. కారిడార్ ల పేరుతో, సెజ్ ల పేరుతో, పరిశ్రమల పేరుతో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను దోచుకు తింటున్నారన్నారు. ఆదివాసీలను, గిరిజనులను,పేద ప్రజలను అణిచివేసే కుట్రలు రోజురోజుకు పెరిగిపోతు న్నాయన్నారు. ప్రజలకు కావాల్సిన చట్టాలను చేయకుండా భారత రాజ్యాంగాన్ని మార్చివేసే దుర్మార్గమైన విధానాలను ప్రభుత్వాలు పాలకులు తీసుకొస్తున్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో దొడ్డి కొమరయ్య లాంటి త్యాగాలను నెమరు వేసుకుంటూ మరో స్వతంత్ర పోరాటానికి ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో తిరుగుబాటుకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు ఏనుగుల ప్రకాష్, కొక్కు సారంగపాణి,పూనెం రంగన్న, పుచ్చకాయల వెంకటేశ్వర్లు,మోదు మాలు,వాంకుడోత్ మోతీలాల్,జోగ క్రిష్ణ, బానోతు సంతు, ఎనగంటి రమేష్, పూసం కృష్ణ,జనగం వాసు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ బి సీ ఎం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కాపుల గోపి కుటుంబానికి నిత్యవసర సరుకులు వితరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (సాయి కౌశిక్ ),జూన్ 30,**భద్రాచలం పట్టణానికి చెందిన మాలమహానాడు జిల్లా నాయకులు కాపుల గోపి ఇటీవల కాలంలో మరణించడం తో కాపుల గోపి కుటుంబానికి న్యూ బి సి ఎం ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యాన్ని మరియు కూరగాయలు, నిత్యవసర సరుకులు వితరణ చేశారు. శనివారం స్థానిక ఎంపీ కాలనీలోని కాపుల గోపి స్వగృహానికి వెళ్లి 25 కేజీల బియ్యం మరియు నిత్యవసర సరుకులు న్యూ బిసిఎం ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డి. రవికుమార్, బి.సాయి కౌశిక్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి వెంకటేశ్వర్లు, పి వెంకటేశ్వర్లు, పి జీవన్, ఏ సుధీర్, ఎం.డి యాకూబ్ మియ, సాంబశివ, సందీప్, ఓ సురేష్, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని పండ్ల వ్యాపారస్థుల ర్యాలీ ...

**సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 30,**ఆలేరు నియోజకవర్గం లోని స్థానిక బస్టాండ్ వద్ద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీ బిడ్డ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని యాదగిరి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఆలేరు పండ్ల యూనియన్ సంఘం వారు కోరడం జరుగుతున్నది. పండ్ల యూనియన్ ఆలేరు టౌన్ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్, యాట రాము, బరిగే శ్రీనివాస్, కటకం రవి, బొడ్డుల శ్రీనివాస్, గాజా బిక్షపతి, వల్లాల యాదగిరి, గోపాలకృష్ణ పూల, కాసుల భాస్కర్, ఎల్లయ్య, ఆర్య సందీప్, ఆరె మల్లమ్మ, లింగాల భూలక్ష్మి, ఎండి కాజా గయాస్, కటకం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం...



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 30:**ఆలేరులోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్‌నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాల విద్యాకమీషనర్ ఆదేశాల మేరకు 2024-2025 విద్యాసంవత్సరానికి గానూ మాథ్స్, డైరీ సైన్స్, కంప్యూటర్ సైన్స్, హిస్టరీ సబ్జెక్ట్‌ల విభాగాల్లో ఖాళీ ఉన్నట్లు తెలియజేశారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు సంబంధిత పీజీ సబ్జెక్ట్‌లో 55శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని, మరియు నెట్, సెట్, పిహెచ్‌డీ కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు జూలై 3వ తేదీన సాయంత్రం 4.30 గంటల లోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని పూర్తి వివరాలకు 9440786978 గల నెంబర్‌కు సంప్రదించగలరు.ఇట్టి పోస్టుల సెలక్షన్స్ కొరకు ఇంటర్వ్యూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో జరుగును. ఇంటర్వ్యూలు జరుగు తేదీని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తదుపరి తేదీలను తెలియజేయడం జరుగుతుంది.

## పోలంపల్లిలో సీయోను ప్రార్థన ఆదివారం ఆరాధన

**చేగుంట జూన్ 30.( సీ కే న్యూస్) రిపోటర్. కొండి. శ్రీనివాస్:**చేగుంట మండల్ పోల్లంపల్లి గ్రామంలో ఆదివారం ఆరాధన దీవించి మహిమకరంగా జరుగుతున్నందున. సంఘ కాపరి మాట్లాడుతూ దేవుడు మరియు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో.సమృద్ధి అయినా వర్షాలు.కురిపించి. రైతులకు ఆనందాన్నిచ్చి ఆయుష్ ఆరోగ్యాలతో ఉంచాలని కోరుతూ నను అలానే దేవుణ్ణి మహిమ పరిచి. ఆత్మతో సత్యంతో ఆరాధించి. దేవుని మహిమ పరచుదం.. ఆమెన్. ఆమెన్ ఆమెన్. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి . జాన్ పాల్ బ్లేస్సి నెహెమ్యా. శేద్రక్.యాకోబు. జేపెన్య . డేవిడ్. తేజ. బన్నీ. విశాల్. రుదిర్. జాయ్ .నిస్సి. యూదా. సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## పెద్దమ్మతల్లి ని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడం తో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమనుచల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్న ప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, సిబ్బంది పర్యవేక్షించినారు.

## వేణుగోపాల స్వామి ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథి. చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట జూన్ 30 (సీ కే న్యూస్) రిపోర్టర్ .కొండి. శ్రీనివాస్:**చేగుంట మండలం కిష్టాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి విచ్చేసిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారికి ఆలయ ధర్మకర్త మరియు గ్రామ పెద్దలు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఘన స్వాగతం పలికారు ఆ వేణుగోపాల స్వామి దర్శనం అనంతరం వేద పండి పండితుల చేత ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ కన్యారం సతీష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దూరి రాజు కిష్టాపూర్ గ్రామ అధ్యక్షుడు శ్రవణ్ గ్రామ సీనియర్ నాయకులు నారాయణ మధు చింటూ కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## రామిశెట్టి వారి ఓణీల అలంకరణ వేడుక ఆర్కే ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించినారు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన రామిశెట్టి రామారావు (లేట్) రాధిక దంపతుల కుమార్తె అవంతిక ఓణీల అలంకరణ వేడుక కార్యక్రమం చంద్రుగొండ రోడ్డు ఆర్కే ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయి ఎక్సలెంట్ కరస్పాండెంట్ ఆరబోయిన కృష్ణ ప్రసాద్ చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సలెంట్ విద్యార్థినీ విద్యార్థులు, జూలూరుపాడు మండల మీడియా మిత్రులు, చాపల మడుగు నరసింహారావు, చౌడం వెంకటేశ్వర్లు, యూసఫ్, గుమ్మడి మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# మహిళలపై దాడి ని ఖండిస్తూ ప్రజా సంఘాల నిరసన






● భూ మాఫీయా దౌర్జన్యాలను, దందా లను వ్యతిరేకించాలని డాక్టర్ కె వి . కృష్ణారావు పిలుపు

**సికె న్యూస్ ప్రతినిది ,ఖమ్మం :** భూమికి సంబంధించిన వివాదం కోర్టు పరిధిలో ఉండగా కొందరు భూ మాఫీయా గా తయారై స్థలం తమదేనంటూ ఆ భూమిలో ప్రవేశించి, అక్కడున్న మహిళలపై దౌర్జన్యం , పాశవిక దాడి చేయడానికి ఖండిస్తూ ఆదివారం జిల్లా పరిషత్ సెంటర్ లో పలు ప్రజా సంఘాలు నిరసన ప్రకటించాయి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీర నారీమణుల ఆశయ సాధన సమితి , మహాత్మ జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ బాధ్యులు ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు మాట్లాడుతూ మహిళలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఒక స్థల వివాదం కోర్టు పరిధిలో ఉండగా ఇరుపక్షాలు ఆ స్థలంలో ప్రవేశించకూడదని , కోర్టు తుది తీర్పు వచ్చేవరకు ఉండకుండా వాసిరెడ్డి శ్రీనివాస్ మరి కొందరు ఆ స్థలంలో ప్రవేశించి , ఈ స్థలం తమదేనంటూ మహిళలపై దాడికి దిగటం హేయమైన చర్య అన్నారు. ఇలా ఒకసారి కాకుండా పలుసార్లు కూడా దాడులకు పాల్పడటం గమనిస్తుంటే కొంతమంది స్థానిక అధికారుల అండదండలు ఉన్నట్లు కనిపిస్తుందనీ ఆరోపించారు. ఖమ్మం నగరంలో ఒక భూ మాఫియా కొత్తగా తయారై భూ దందాలకు పాల్పడుతున్నట్లుగా ఈ ఉదంతం స్పష్టం చేస్తుందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు వలె ఖమ్మం నగరంలో కూడా భూ మాఫియా తయారైందని , అధికారులు దీనిపై దృష్టి సారించకుండా వదిలి వేస్తే ప్రభుత్వ భూములను కూడా ఈ మాఫియా కబ్జా చేయడం ఖాయమన్నారు. ఈ స్థలం తమదే అని అంటున్న వాసిరెడ్డి శ్రీనివాస్ ఇందులో రాజకీయ నాయకులను లాగడం ఎందుకని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కూడా వాస్తవాలను పరిశీలించకుండా గుడ్డిగా ఒక వ్యక్తిని నమ్మడం సమాజ సం కాదన్నారు. కోర్టు, పోలీసుల వ్యవస్థ ఉండగా క్రిమినల్స్ తరహాలో వాసిరెడ్డి శ్రీనివాస్ వంటి వ్యక్తులు చట్టాన్ని తమ చేతులు తీసుకోవడం ఏమాత్రం భావ్యం కాదన్నారు. పదేపదే ఈ విధమైన దౌర్జన్యాలకు పాల్పడితే క్షమించేది లేదని , ప్రజాస్వామ్య బద్ధంగానే తాము ఈ సమస్యను ఎదుర్కొంటామని , దీనిపై మరింత ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ,మహాత్మ జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పేల్లూరి విజయకుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బాలిని భాస్కర్ రెడ్డి , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , బాధితులు చేపూరి సంధ్యారాణి , శ్రావణి , నైనీషా, మలీదు నవజ్యోత్ , వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పగిడిపల్లి నాగేశ్వరావు, రవీందర్ నాయక్ , మహిళా నాయకురాలు అనంత లక్ష్మి , ధనలక్ష్మి, స్వరూప ,చంద్రకళ, జయ, మరియ కుమారి ,జ్యోతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన పూల నాగయ్యను సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**సి కే న్యూస్ (సంపత్) జూన్ 30:**క్రీడా రంగానికి వన్నెతెచ్చిన ఘనత పూల నాగయ్యదని ప్రభుత్వం నుంచి ఇప్పుడు ప్రమోషన్ రావచ్చు కానీ ప్రజలలో ఎప్పుడో ప్రమోషన్ ఆయనకు వచ్చిందని ఎంతో మంది క్రీడాకారులను తయారుచేసిన ఘనత పూల నాగయ్యదని ఆ స్వామివారి ఆశీస్సులతో మరింత మంది క్రీడాకారులను తయారు చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు..యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు చెందిన పిఈటి పూల నాగయ్యకు ఫిజికల్ డైరెక్టర్ గా ప్రమోషన్ వచ్చి ఆలేరుకు బదిలీగా వచ్చిన సందర్భంగా ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారంరోజున జరిగిన అభినందన కార్యక్రమంలో పూల నాగయ్య లక్ష్మి దంపతులను ఎమ్మెల్యే పూలమాల,శాలువాతో సన్మానం చేశారు..క్రీడా పోటీలకు సంబంధించి అనేక సందర్భాల్లో తన వద్దకు వచ్చి క్రీడాకారులకు కావలసిన వస్తువులు మాత్రమే అడిగాడు కానీ తన స్వార్థానికి ఏది నాగయ్య అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.నిస్వార్థపరుడు మట్టిలో మాణిక్యాలను తయారు చేసిన శిల్పి పూల నాగయ్యను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

# ఆరెగూడెంలో సకాలంలో వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు పూజలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూన్30:**చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో గ్రామ రైతులు సకాలంలో వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు పూజలు జరిపారు. కప్పలను కర్రకు కట్టి ఊరేగింపుగా తీసుకెళ్లి అనంతరం మహిళలు నీళ్ల బిందలతో బొడ్రాయికి ముత్యాలమ్మకు నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో రైతులు మునగాల అమరేందర్ రెడ్డి, కొంతం శ్రీను రెడ్డి, గంగనబోయిన నరసింహ, బొగ్గ అంజయ్య, పిసాటి ఉపేందర్ రెడ్డి, పల్లె రాజు,జిల్లాల పుల్లమ్మ,ఎన్నపల్లి మల్లమ్మ, మునగాల సత్తమ్మ, ఎన్నపల్లి సునిత,బద్ధం మల్లమ్మ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# సుంకిశాల పాల సంఘము అధ్యక్షునిగా తుమ్మల సత్యనారాయణ ఎన్నిక.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 30.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సుంకిషల గ్రామానికి చెందిన తుమ్మల సత్యనారాయణ పాల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైనారు.

నూతనంగా డైరెక్టర్లు గా పోలేపల్లి బిక్షపతి. ఇంజమూరి రమేష్ నూతన డైరెక్టర్లుగా ఎన్నికైనారు ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య గ్రామ పెద్దలు పైల్ల రాజ వర్ధన్ రెడ్డి .చెరుకు శివయ్య గౌడ్. ఈతాపు రాములు .మొగిలి పాక నరసింహ .మెట్టు కొండల్ రెడ్డి రాజేందర్రెడ్డి .స్వామి. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ లోని సేఫ్టీ పూజ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 30,**
కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ లో సేఫ్టీ పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ చైర్మన్ ఆధ్వర్యంలో మ్యాన్ రైడింగ్ సిస్టంను ప్రారంభించడం జరిగిందని అప్పటి నుంచి గనిలో ఉద్యోగస్తుల గైర్హాజరు శాతం తగ్గి హాజరు శాతం పెరుగుతోందని తెలియజేశారు. ఉద్యోగులు వారికి కేటాయించిన పనులలో శ్రద్ధగా రక్షణతో చేయాలని ప్రతి ఒక్కరికి రక్షణ ప్రథమము అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు ఎస్ ఓటు జీఎం జీవి కోటిరెడ్డి, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అలాగే పద్మావతి ఖని మైన్ ఏజెంట్ బి రవీందర్, మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ



**సీకే న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జూన్ 30:**కాజీపేట వెంకటాద్రినగరలో , ఫెనిక్స్ సొసైటీ ఆధ్వర్యంలో , బ్యాక్ టు స్కూల్ విత్ స్మైల్ అను కార్యక్రంలో భాగంగా 75 మంది పేద విద్యర్తులకు నోట్ బుక్లు , పాఠశాలకు సంబంధించిన స్టేషనరీ వస్తువులు అందచేయడం జరిగింది.

పిల్లలను చదువించడనికి ఏంతో ఖర్చు అవుతుంది. ఇలాంటి సమయంలో మా పిల్లలకు గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కావలసిన బూక్స్ , స్టేషనరీ అన్ని సమకూరుస్తు వారికి అండగా నిలుస్తు, విద్యకు కావలసిన సహయ సహకారాలు అందిస్తు, మా మన్నలను పొందుతునారు .ఫెనిక్స్ సొసైటి సభ్యులు, అందరి పిల్లల తల్లితండ్రులు తెలిపారు.

ఈ కార్యక్రం విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించిన తన స్నేహితులకు, శ్రేయోభిలాషులకు సొసైటీ తరఫున క్రుతజ్ఞతలు తెలిపారు. మీఅందరి ప్రేమ సహాయ సహకారలు మాతో ఉంటే మన సమాజ అభివ్రుది కోసం ఇంకెన్నో కార్యక్రమలను చేపడతాము అని ఫెనిక్స్ సొసైటీ అధ్యక్షుడు జీతు జాన్ తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్ (ఎం) జూన్ 30 మండల కేంద్రంలో సోలిపురం ప్రతాప్ రెడ్డి ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఉద్యోగ విరమణ పొందిన టీచర్లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలోటీచర్లు లెక్చరర్లు నేర్పిన విద్యాబుద్ధుల వల్లే నేడు ఎమ్మెల్యే గా ఎన్నిక కావడానికి దోహదపడ్డాయని సమాజంలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో గొప్పదన్నారు దేశానికి ఎంతోమంది మేధావుల ను అందించిన టీచర్లకు ప్రతిఒక్కరూ రుణపడి ఉండాలన్నారు ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేము ఉపాధ్యాయ వృత్తికీ విరమణ చేసాం కానీ సామాజిక బాధ్యత మాపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఎంపీపీ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జడ్పీటీసీ నరేందర్ గుప్తా ఎంపీటీసీ కవిత ఇంద్రారెడ్డి మాజీ సర్పంచ్ నగేష్ పాక్స్ చైర్మన్ శేఖర్ రెడ్డి వైస్ పాక్స్ చైర్మన్ జహంగీర్ ఉపాధ్యాయులు పి ఆర్ టియూ టీ య స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జైకేసారం పాలసంఘం చైర్మెన్ గా ఢిల్లీ శేఖర్ రెడ్డి

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జూన్ 30:**చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో ఆదివారం మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఢిల్లీ శేఖర్ రెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం చైర్మన్ గా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్ గా జీంద్రు చంద్రారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. తన నియామకాలు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్ (ఎం) జూన్ 30 మండల కేంద్రం యాస పద్మా రెడ్డి ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఉద్యోగ విరమణ పొందిన టీచర్లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలోటీచర్లు లెక్చరర్లు నేర్పిన విద్యాబుద్ధుల వల్లే నేడు ఎమ్మెల్యే గా ఎన్నిక కావడానికి దోహదపడ్డాయని సమాజంలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో గొప్పదన్నారు దేశానికి ఎంతోమంది మేధావుల ను అందించిన టీచర్లకు ప్రతిఒక్కరూ రుణపడి ఉండాలన్నారు ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేము ఉపాధ్యాయ వృత్తికీ విరమణ చేసాం కానీ సామాజిక బాధ్యత మాపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఎంపీపీ మంగమ్మ శ్రీశైలం గౌడ్ జడ్పీటీసీ నరేందర్ గుప్తా ఎంపీటీసీ కవిత ఇంద్రారెడ్డి మాజీ సర్పంచ్ నగేష్ పాక్స్ చైర్మన్ శేఖర్ రెడ్డి వైస్ పాక్స్ చైర్మన్ జహంగీర్ ఉపాధ్యాయులు పిర్ టియూ టీస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# అత్యాధునిక సాంకేతికతతో స్తంభాద్రి హాస్పిటల్ ప్రారంభం





● సౌకర్యాలు అన్ని ఒకేచోట

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ నిపుణుల వైద్య బృందం తో ప్రజానీకానికి నాణ్యతతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఖమ్మం నగరంలో స్తంభాద్రి హాస్పిటల్ ను నెలకొలిపారు. హాస్పిటల్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలకు అందుబాటులో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి అత్యాధునిక సౌకర్యాలతో, మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా స్తంభాద్రి యాజమాన్యం అడ్వాన్స్ వైద్యాన్ని ఖమ్మం లోనే అందుబాటులోకి తీసుకు రావడం సంతోషాదయకమన్నారు. హాస్పిటల్ లో ఒకేచోట దశబ్దకాలం అనుభవం కలిగిన ఐదు రకాల ప్రత్యేక స్పెషలైజేషన్ వైద్య బృందంచే సేవలు కలిగి ఉండటం హర్షదాయకమని అన్నారు.

ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందిస్తూనే నిరుపేదలకు రాయితీ విధానాన్ని అందిస్తూ వారి మన్ననలను పొందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందం న్యూరో సర్జన్ డాక్టర్ గట్టినేని సురేష్, ఆర్థో డాక్టర్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్, యురాలజిస్టు డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర, కార్డియాలజిస్టు డాక్టర్ పేర్ల హర్షతేజ, ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్ దొగిపర్తి కృష్ణ సుమంత్ మీడియా తో మాట్లాడారు.

సువిశాలమైన స్థలంలో130 పడకలు, ఐదుగురు స్పెషలిస్టుల డాక్టర్ల పర్యవేక్షణ లో స్తంభాద్రి హాస్పిటల్ ను నెలకొల్పామన్నారు.

తమ హాస్పిటల్ లో అత్యాధునిక క్యాథల్యాబ్, సిటీ స్కాన్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వివరించారు.

తమ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

కార్యక్రమంలో %మీజ% తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ కమర్తపు మురళి, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పువ్వాడ నాగేశ్వరావు, పోటు రంగారావు, భాగం హేమంత రావు, పొతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరావు, విక్రమ్, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ క్లెమెంట్, ప్రముఖులు స్పర్శ భాస్కర్, డాక్టర్ అప్పారావు, తాళ్లూరి సృజన్ కుమార్, నున్నా రమేష్, పోటు కళావతి, మేదరమెట్ల స్వరూప రాణి, నున్నా కృష్ణ ప్రియ, ప్రతిభ రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల కేంద్రంలో తొలిమన్ కి బాత్ కార్యక్రమం నిర్వహణ



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 30.

భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారు మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి సమాజానికి ప్రేరణ కలిగించే అంశాలతో తొలి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్, అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు భచ్చు శ్రీనివాస్ , బీజేపీ మండల నాయకులు డోగుపర్తి సంతోష్, దయ్యాల వెంకటేష్, మందుల నాగరాజు %దీజేవీ% జిల్లా నాయకులు , మైసోల్ల మత్యగిరి ,రేగురి అమరేందర్ ,%దీజేవీ% మండల అధ్యక్షులు మందాడి రంజిత్ రెడ్డి ,కీర్తి వెంకటేశం, ఆనకంటి శివకుమార్,బర్ల మల్లేశం, గుండ సందీప్ తదితరులు పాల్గొన్నారు

# బుగ్గారెడ్డి హాస్పిటల్ ఆధ్వరంలో ఉచిత వైద్య శిబిరం

● ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి.



సికె న్యూస్ ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం హెల్త్ కార్డుల జారీ నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరాన్ని ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ సందర్శించడం జరిగింది ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఉచితంగా నిర్వహించే ఈ వైద్య శిబిరం పేద ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని దీని నిర్వహిస్తున్న బుగ్గారెడ్డి యజమాన్యానికి మనస్ఫూర్తి అభినందన తెలుపుతున్నాను. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోపరుచుకొని అన్నారు.

# డ్రైనేజీ సమస్య తీరేది ఎప్పుడో..?



సి కె న్యూస్, వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామపంచాయతీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. వర్షాకాలం వస్తే, చాలు ఎటు చూసినా డ్రైనేజీ వీధుల్లో ప్రవహిస్తూనే ఉంటుంది. చెత్తకుప్పలైతే గుట్టలు గుట్టలు దర్శనమిస్తూ ఉంటాయి. దీంతో నిత్యం ప్రజలు దుర్వాసనతో, రోగాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేవారు లేరా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో పంచాయతీ సిబ్బందికి చలనం కలిగింది.దీనితో తాత్కాలికం గా సైడ్ కల్వలాగా తీశారు. తగినన్ని నిధులు లేకపోయినప్పటికీ ఇసుక ర్యాంపులో గ్రామాభివృద్ధి కోసం వసూలు చేసిన నిధులతో ఈ పనులు చేపట్టామని పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు.

పంచాయతీ కార్యదర్శి అనిల్, గుమ్మస్తా కాట సురేష్, గ్రామస్తులు పాల్గున్నారు.

# బుగ్గారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం హెల్త్ కార్డుల జారీ

● విజయవంతమైన వైద్య శిబిరం

● మెరుగైన ఆరోగ్యమే మా హాస్పిటల్ లక్ష్యం.

● ఉచిత వైద్య సేవలు అభినందనీయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● ప్రారంభించిన నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

● హైదరాబాద్ హాస్పిటల్స్ కి దీటుగా షాద్ నగర్ లో మెరుగైన వైద్య సేవలు




సి కే న్యూస్ షాద్ నగర్ :జూన్ 30:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయ మని,దీని సామాన్య ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

.ఆదివారం పట్టణంలోని బుగ్గారెడ్డి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యి, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజలు ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఉచితంగా నిర్వహించే వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చున్నారు. కావున నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాలు ఉపయోగించుకుని,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.అనంతరం రిపోర్టర్లకు, ప్రజలకు ఉచిత హెల్త్ కార్డులను వైద్యులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేయడం జరిగింది. బుగ్గారెడ్డి హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరం విజయవంతం అయిందని మా హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరంలో బిపి,షుగర్,ఆస్తమా, దగ్గు, దమ్ము ,మోకాలు, కీళ్లనొప్పులు, కిడ్నీ, ఊపిరితిత్తులు, చర్మం, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు చేస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో రిజిస్టర్ చేసుకున్న వారికి వైద్య పరీక్షలపై 50% తగ్గింపు, ఆపరేషన్లపై 25 శాతం తగ్గింపు, హెల్త్ క్యాంపులో ఉచితంగా మందుల పంపిణీ చేయబడును. షాద్ నగర్ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే అందించాలన్న లక్ష్యంతోనే బుగ్గారెడ్డి హాస్పిటల్ నిర్మించామని తెలిపారు. ఇప్పటివరకు మా హాస్పిటల్ లో వందకు పైగా విజయవంతమైన ఆపరేషన్లు మరియు సర్జరీలు ఉన్నాయి. ఆధునిక వైద్య పరికరాలతో వైద్య పరీక్షలు మరియు ఆపరేషన్లు చేయబడును. ఇట్టి సదా అవకాశాన్ని షాద్ నగర్ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ వైద్యులు,అనురాగ్ రెడ్డి వైద్య బృందం మరియు సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నాగయ్య సేవలు అనిర్వచనీయం ...ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య







సి కే న్యూస్ (సంపత్) జూన్ 30:ఆలేరు

పూల నాగయ్య సేవలు అనిర్వచనీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారుయాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ లో సాంస్కృతిక కార్యదర్శి, వ్యాఖ్యాత చింతకింది కృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..పూల నాగయ్య పిఈటి నుండి ఫిజికల్ డైరెక్టర్ గా పదోన్నతి పొందడం హర్షనీయమన్నారు. నాగయ్య శిష్యరికంలో ఎంతోమంది ఉద్యోగాలు పొందటమే కాకుండా ఉన్నత స్థాయిలో నిలిచారని కొనియాడారు..ఫ్రెండ్స్ క్లబ్ ద్వారా రాష్ట్ర స్థాయిలో అనేకమందికి వ్యాయామంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు గౌరవ అధ్యక్షులు,విశ్రాంత ఉపాధ్యాయుడు మంద సోమరాజు,పరిగెల రాములు, ఆలేరు యాదగిరిగుట్ట ఎంపీపీలు గంధమల్ల అశోక్,చీర శ్రీశైలం,జనగాం ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్,గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, పూల శ్రవణ్ కుమార్, పాశికంటి శ్రీనివాస్ పాక్స్ డైరెక్టర్ కట్టగొమ్ముల సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్,వ్యాయామ ఉపాధ్యాయులు బీబీనగర్ లక్ష్మణ్, బొమ్మెన మల్లేశం, గంధమల్ల కుమార్,సురేందర్, చిన్న విజయ్ కుమార్,యాట సందీప్, చంద్రకుమార్,జెట్ట మధు, కానుగు మహేష్,సూర్య కుమార్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# సిద్ధాపురం గ్రామంలో ఆవు దూడ పైన కుక్కల దాడి



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదాద్రి జిల్లా ఆత్మకూర్ యం లోని సిద్దాపురం గ్రామంలో ఆవు దూడ పైన కుక్కల దాడి సిద్దాపురం ఏనుగు దామోదర్ రెడ్డి గారి భావి వద్ద ఆవు దూడ పైన కుక్కలు దాడి చేసి దూడను ఆవును గాయాలపాలు చేశాయి ఆవు దూడ పరిస్థితి విషమంగా ఉన్నది అదే విధంగా అధికారులు రైతును ఆదుకోవాలని ఇలాంటి ప్రమాదము మునుముందు జరగకుండా చూసుకోవాలని అధికారులను కోరుచున్నాను

# మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ మరణం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కు తీరని లోటు



● రాథోడ్ రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

సికే న్యూస్ ప్రతినిధి: ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ లో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ కుటుంబాన్ని పరామర్శించి రాథోడ్ రమేష్ చిత్ర పటం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎంఎల్ఏ గా ఎంపీ గా ఈ జిల్లా అభివృద్ధి కోసం పాటుపడిన రాథోడ్ రమేష్ మరణం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కు తీరని లోటని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపిన మంత్రి వర్యులు సీతక్క

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పిటిసి



సి కె న్యూస్ : కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ గ్రామానికి చెందిన చిర్ర చెన్నమ్మ కుమారుడు చిర్ర మహేష్ మరణ వార్త తెలుసుకున్న కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి వెళ్లి పరామర్శించడం జరిగింది. వీళ్ళని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు

# కుంగ్ ఫు విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేసిన కౌన్సిలర్ లలిత శ్రీశైలం గౌడ్

● ఆత్మరక్షణకు కుంగ్ ఫు అవసరం

● కోచ్ అహ్మద్ ఖాన్ మాస్టర్ బాల్ రాజ్,పులిందర్ రెడ్డి



సి కే న్యూస్ షాద్ నగర్ :జూన్ 30:షాద్ నగర్:ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరు కుంగ్ ఫు,మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని న్యూ పవర్ కుంగ్ ఫు కోచ్, మాస్టర్ బాల్ రాజ్,నాయకులు లతా శ్రీశైలం గౌడ్ అన్నారు.ఆదివారం న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్ పులిందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్ రాజ్(ట్రైనర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ రామకృష్ణ లతో కలిసి బెల్టులు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం ఆరోగ్యంగా ఉండటం కోసం కూడా విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫు లాంటివి నేర్చుకోవాలని సూచించారు.విద్యార్థులు గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయిలో ఈ ప్రాంతానికి మంచి గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షించారు.బెల్టులు అందుకున్న వారిలో హరికాంత్ రెడ్డి(బ్రౌన్ బెల్ట్), కీర్తన(బ్రౌన్ బెల్ట్), రఘు నాయక్(యెల్లో బెల్ట్), కుసుమ(యెల్లో బెల్ట్(, చెన్నకేశవ(యెల్లో బెల్ట్), భరత్ అంబెడ్కర్(ఆరెంజ్ బెల్ట్),ఉన్నారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ ఖాన్(బ్రూస్ లీ), నరేష్ నాయక్, పట్నం ప్రతాప్, మల్లిఖార్జున్ అర్జున్,విద్యార్థులు హాజరయ్యారు.

# సంతాల్ ఆదివాసీల తిరుగుబాటును స్మరించుకుదాం!

- ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు పూనెం వినయ్ కుమార్



సి కె న్యూస్ :మండలంలో కొత్తగూడెం కోయగూడెం కంబాలపల్లి కొత్త లక్ష్యం పురం గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు పూనం వినయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ
మన భాషా, సంస్కృతి, రాజ్యాంగ హక్కులనూ కాపాడుకొనుటకై పోరాడుదాం,
మన అడవులనూ, ఖనిజ సంపదలనూ కొల్లగొట్టే కార్పోరేట్లను ప్రతిఘటిద్దాం!
బ్రిటిష్ వలస వాదానికి వ్యతిరేకంగా జరిగిన భారత స్వాతంత్ర్య పోరాటంలో జూన్ 30వ తేదీ అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజు. 1855 జూన్ 30వ తారీఖున సంతాల్ ఆదివాసీలు తిరుగుబాటు చేసిన రోజు. స్థానిక భూస్వాములకూ, వడ్డీ వ్యాపారస్తులకూ వ్యతిరేకంగా తిరుగుబాటు చేసారు.
ఆరోజుల్లో ఆదివాసీలను కట్టుబానిసలుగా భావించి వారి శ్రమను దోపిడీ వర్గాలు కొల్లగొట్టేవి. వివిధ సాకులతో వారి విలువైన భూములను దురాక్రమణ చేసేవారు. ఆదీవాసీ మహిళలనూ రకరకాల దోపిడీ, అణచివేతలకూ, లైంగిక వేదింపులకూ గురిచేసే వారు. సంతాల్ పరగణా ప్రాంతంలో రైల్వే లైన్ నిర్మాణం పేరుతో సంతాల్ ఆదివాసీలకు చెందిన సారవంతమైన భూములను బ్రిటిష్ అధికారులు బలవంతంగా లాక్కునే వారు. ఇది ఆ ప్రాంతప్రజల్లో ప్రధానంగా ఆదివాసీలలో తీవ్రమైన ఆగ్రహాన్ని రగిలించింది.
ఆదివాసీల స్థితిగతుల్లో ఎంతోకొంత మార్పు తీసుకురావాలనే చైతన్యం ఆదివాసీ నాయకులైన సిద్ధూ, కానూలలో కలిగింది . ప్రజల్ని సమీకరించడం, చైతన్య పరచడం ప్రారంభించారు. పెద్ద, పెద్ద సభలు నిర్వహించారు. దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలనే సమష్ఠి నిర్ణయాల కొచ్చారు. స్థానిక బ్రిటిష్ అధికారులు భూస్వాములకూ, వడ్డీ వ్యాపారస్తులకూ సహకరిస్తున్నారనీ, పై అధికారులైతే సమస్యలు పరిష్కరిస్తారనే భ్రమల్లో ఉన్నారు. ఈ విషయాన్ని కలకత్తాలో ఉండే బ్రిటిష్ అధికారి దృష్టిలోకి తీసుకొద్దామని నిర్ణయించుకున్నారు.
తమ చరిత్రాత్మక ఛలో కలకత్తా కార్యక్రమాన్ని1855 జూన్ 30న ప్రారంభించారు. సిద్ధూ, కానూ నాయకత్వంలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆదివాసీలతోపాటు స్థానిక ఆదివాసేతరులూ వేల సంఖ్యలో కదిలారు. అయితే భూస్వాములూ, వడ్డీ వ్యాపారస్తులూ ప్రభుత్వ యంత్రాంగం కలిసి కుట్రపన్నారు. మధ్యలోనే ఛలో కలకత్తా ప్రదర్శనను ఆపుచేయాలనే కుట్ర పన్నారు. ముఖ్యమైన ఉద్యమ నాయకత్వాన్ని అరెస్టు చేయాలని ప్రయత్నించారు. దీంతో ప్రజల్లో ఆగ్రజ్వాలలు మిన్నంటాయి. సంతాల్ ఆదివాసీలకూ పోలీసులకూ మధ్య ఘర్షణ జరిగింది. ఘర్షణలలో 19 మంది మరణించారు. ఈ ఘటనలతో ఆదివాసీలలో తీవ్రమైన కసి పెరిగింది. సంతాల్ ఆదివాసీల తిరుగుబాటు ఎనిమిది నెలలు కొనసాగింది. ఈ తిరుగుబాటును బ్రిటిష్ మూకలు అణచివేసాయి. కానూ చెల్లెలు షిసూ ఉద్యమ కారిణి. ఈ తిరుగుబాటులో ప్రముఖ పాత్ర పోషించింది. ఈమెపై బ్రిటిష్ ముష్కర మూకలు అత్యాచారం చేసి, హత్య చేశారు. పులోముర్మూ అనే మరో ఉద్యమకారిణినీ హత్యచేసి రైల్వే పట్టాల వెంటపడేశారు. బ్రిటిష్ సైన్యాలతో పోరాడుతున్న సిద్ధూ 1856 ఫిబ్రవరి లో నేలకొరిగాడు. వారం తర్వాత తన ఉద్యమ సహచరుడైన కానూను ప్రభుత్వం ఉరితీసింది.
సంతాల్ ఆదివాసీల చారిత్రాత్మక తిరుగుబాటు అణిచివేయ బడింది. అయినా దానియొక్క ప్రాధాన్యత ఈనాటికీ ఉంది. బ్రిటీష్ వలసవాదుల మద్దతుతో ఫ్యూడల్ భూస్వాముల, వడ్డీ వ్యాపారస్తుల, దోపిడీ, అణచివేతలకూ వ్యతిరేకంగా ఆదివాసీల ఈ ప్రతిఘటన దేశ స్వాతంత్ర్య పోరాటానికీ తోడ్పాటు నందించింది. తర్వాత జరిగిన చారిత్రాత్మక తెభాగ రైతాంగపోరాటానికీ ముఖ్యభూమిక పోషించింది. సంతాల్ ఆదివాసీల తిరుగుబాటుకు 167 సంవత్సరాలయింది. బ్రిటీష్ వలసవాదులు దేశాన్ని వొదలివెళ్ళి 76 సంవత్సరాలైంది. అయినా మన ఆదివాసీల స్థితిగతుల్లో, సంతాల్ ఆదివాసీల జీవితాల్లో ఎటువంటి మార్పూ లేదు. మన దేశ పాలకుల చేతల్లో కూడా ఆర్థిక దోపిడీకి గురవుతున్నాం. సామాజిక అణచివేతలకు గురవుతున్నాం. అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురవుతున్నాము. భారత సమాజంలో మనం అత్యంత కడు పేదరికంలో ఉన్నాము. అడవులూ, భూములపై మన కున్న హక్కులను వలసవాదులు లాగేసుకున్నారు. అవి తిరిగి మనకు దక్కలేదు. 1947తర్వాత కూడా భారత పాలకులు మన యొక్క హక్కులను మనకు ఇవ్వకుండా ద్రోహం చేశారు. అభివృద్ధి పేరుతో లక్షలాది ఎకరాల మన అటవీ భూములను బలవంతంగా లాగేసుకుంటున్నారు. మన ఆదివాసీలైన లక్షలాది మందిని భూముల నుండీ, అడవుల నుండీ జీవనాదారాల నుండీ శాస్వతంగా నిరాశ్రయులను చేస్తున్నారు.
మన పోరాటాల ఫలితంగా 2006 అటవీ హక్కుల చట్టం వచ్చింది. అయినా అదీ సక్రమంగా అమలు కావటల్లేదు. చట్టం యొక్క ఉపోద్ఘాతంలో పేర్కొన్నట్లు చారిత్రాత్మక అన్యాయం ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నది. ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తర్వాత మన హక్కులపై దాడుల తీవ్రమైనాయి. ఇప్పటికే ఉనికిలో ఉన్న అటవీ, పర్యావరణం చట్టాలను బడా కార్పోరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడటానికి 2022లో పార్లమెంట్ లో సవరించబడినాయి. అటవీ హక్కుల చట్టంలో గ్రామ సభలకు ఇచ్చిన హక్కులను బలహీనపర్చారు. కార్పొరేట్ లకు అడవులను ఇవ్వడానికి అనుకూలంగా గ్రామసభలను విస్మరిస్తూ అటవీ పరిరక్షణా చట్టం తెచ్చింది. 1980 సంవత్సరపు అటవీ పరిరక్షణా చట్టాన్ని సవరిస్తూ గత పార్లమెంట్ లో ఆరెస్సెస్-బిజెపి తమకున్న మేజార్టీతో బలవంతంగా అమోదింపచేసుకుంది. దీంతో ఐదింట ఒకటోవంతు అడవులను పర్యావరణ పరిరక్షణ చట్టం నుండి మినహాయింపు ఇస్తూ బడా కార్పోరేట్లకు స్వాధీనం చేయటానికి ప్రభుత్వానికి అవకాశం కల్పించింది. వన్యమృగ పార్కులూ, సఫారీలూ, సంరక్షణ స్థలాల పేరుతో ప్రైవేట్ కంపెనీలకు అడవులను అప్పగించటానికి అవకాశం కల్పిస్తుంది. ఇది అటవీ వనరులను తీసుకోవటానికే పరిమితం కాదు. మన ఆవాసాలనుండీ మనల్ని బలవంతంగా బయటకు గెంటివేస్తుంది. గత పార్లమెంటు ఆమోదించిన జీవవైవిధ్య బిల్లు ద్వారా అడవులను పతంజలి లాంటి సంస్థలు పామాయిల్ తోటలు పెంచుకోవడానికి అవకాశాలు కల్పించింది.
మిత్రులారా!
మన అస్థిత్వాన్నీ, మన భాషా, సంస్కృతులనూ రూపుమాపి మేజార్టీ సమూహాల సంస్కృతి, భాషలలో కలపాలని మన భారత పాలకులు వొత్తిడి తెస్తున్నారు. మన ఆదివాసీల భాషా, సంస్కృతులు ప్రమాదంలో ఉన్నాయి. ఇప్పటికే కొన్ని అంతరించిపోయే దిశలో ఉన్నాయి. హిందత్వవాద ఆరెస్సెస్ దాని అనుబంధ సంస్థలూ హిందూ రాష్ట్రం పేరుతో మనల్ని మత ప్రాతపదికన విభజించి హిందుత్వీకరణ చేయటానికి ప్రయత్నిస్తున్నాయి. ఇటీవల కలంలో మణిపుర్ లో వారయొక్క ఆదివాసీ వ్యతిరేక విచ్చినకర రాజకీయాలను చూస్తున్నాం. మావోయిస్టులను ఎదుర్కొనే పేరుతో భద్రతాదళాలు చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదీవాసీలను మూకుమ్మడిగా చంపుతున్నారు. ఇవన్నీ కూడా మన సామాజిక నేపథ్యం కలిగిన మహిళ భారత రాష్ట్రపతిగా కొనసాగుతున్న కాలంలో జరుగుతున్నవే. మన భూముల, మన అడవుల, సహజ వనరుల రక్షణ కొరకై ఐక్యం కావాల్సిన సమయం వచ్చింది. 168వ సంతాల్ ఆదివాసీల చారిత్రాత్మక తిరుగుబాటునూ, ఆ పోరాటంలో అమరులైన సిధ్ధూ, కనూ లాంటి అనేక మంది అమరుల త్యాగాలను స్మరించుకుందాం. మన సామాజిక, ఆర్థిక, సంస్కృతులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించుదామని శపథం చేద్దాం. ఈ కార్యక్రమంలో పూణే భిక్షం చింత వెంకటేశ్వర్లు చాపల రామన్న మోకాల రమేష్ గుంట కాంతారావు చంద్రయ్య మోకాళ్ళ రవి చింత రాంబాబు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ స్కూల్లో యూనిఫామ్, పుస్తకాల పేరుతో దోపిడీ.!

**నోటీస్ బోర్డులో కనపడని ఫీజు వివరాలు.**
**ప్రైవేట్ స్కూల్స్ లో కనబడ ని నియమ నిబంధనలు.!**
**ప్రైవేటు పాఠశాలల తీరు నియంత్రించే వాళ్ళు ఎవరు..?ఎక్కడ ..?**
**పెన్ -పెన్సిల్ తప్ప అన్ని స్కూల్లోనే తీసుకోవాలా?.?**
**నిద్రపోతున్న విద్యాశాఖ అధికారులు.**
**ప్రస్తుతం ప్రయివేట్ స్కూల్లల్లో జరుగుతున్న అధిక ఫీజుల వసుల్లపై ప్రత్యేకం.!**




సి కె న్యూస్ :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నియోజకవర్గంలోనీ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పుస్తకాలు,ఫీజులు,యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తోంది.వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు..విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే మోజులో నానా అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు.విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు..కొన్ని పాఠశాలలకు అయితే ఆట స్థలం కాని కనీస మౌళిక వసతులు గాని లేవు.కానీ,విద్యాశాఖ అధికారులు మాత్రం ముడుపులు తీసుకొని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తుండటంతో ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అలాగే నడుస్తున్నాయి..ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు,యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విదంగా దోపిడీ చేస్తున్నారు.ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి రూ. 4వేల నుంచి రూ. 8వేలు వరకు పుస్తకాల కోసం,యూనిఫాంకు రూ. 4 నుంచి రూ. 6 వేలు వసూళ్లు చేస్తున్నారు..ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

**ప్రైవేటు పాఠశాల నియంత్రించే వాళ్ళు ఎవరు..?ఎక్కడ .?**
**ఫీజు నోటీసు బోర్డులో నమోదు చేయాలి.**

ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు..ఫీజులు ఏ క్లాస్ కు ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి.కానీ విద్యార్థి సంఘాలు పదే పదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు..ఫీజులు వసూలుతోపాటు పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే ఉంటారా వేచి చూడాలి.

**ప్రైవేట్ స్కూల్స్ లో కనపడని నిబంధనలు.!**

ప్రైవేటు పాఠశాలలు కొన్ని నిబంధనల ప్రకారం నడవడం లేదు.పాఠశాలలకు మైదానాలు ఉండవు,రిజిస్ట్రేషన్ కోసం ఎక్కడో మైదానం చూపిస్తారు.అది ఎక్కడుందో విద్యార్థులకు ఎప్పటికీ తెలిసే పరిస్థితి ఉండదు.ఇంకొన్ని స్కూల్స్ అయితే రోడ్డు పక్కనే విద్యా సంస్థలు నడుపుతూ విద్యార్థులను శబ్ద కాలుష్యానికి గురి చేస్తున్నారు.చాలా స్కూళ్లలో ఫైర్ సేఫ్టీ కూడా ఉండడం లేదు.ఉన్నా నామమాత్రమేనని పాఠశాలలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఎవరికి చెప్పుకోలేము.అయినా ఇబ్బంది తట్టుకోలేకపోతున్నాం.**

కొంతమంది పిల్లల తల్లిదండ్రులని అడిగితే మా పిల్లలు స్కూల్లో చదువుతారు.కాబట్టి కానీ ఎవరి మీద కంప్లైంట్ ఇవ్వలేమని,మా పిల్లలు చదువులో స్కూల్లో ఇబ్బంది పడతారని భయపడి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పాతుకుపోయిన విద్యాశాఖ అధికారులు.**

ఒకప్పుడు పాఠశాలలో ఏం జరుగుతుంది,ఎంత సంఖ్య ఉంది, ఎలా నిర్వహిస్తున్నారు,విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయి,ఉపాధ్యాయులపైన,విద్యార్థుల చదువులకు సంబందించి పేరెంట్స్ ఎలాంటి అభిప్రాయాలు చెబుతున్నారు,విందామనే కనీస అవకాశం కూడా ఇవ్వడం లేదనేది జగమెరిగిన సత్యం.ఇదిలా ఉంటే కొన్ని మండలాలలో విద్యాశాఖ అధికారులు మాత్రం ఏళ్లతరబడి ఇక్కడే పాతుకుపోయి అటు ప్రయివేట్ పాఠశాలలకు లాభాల పంటలు తెస్తూన్నారే తప్ప లక్షలు ఖర్చు చేస్తున్న తల్లిదండ్రులకు ఎలాంటి ఉపయోగం లేదనే విమర్శలు బహటంగానే వినిపిస్తున్నాయి.మరి ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రయివేట్ పాఠశాలలపై,కిందిస్తాయి అధికారులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు,పేరెంట్స్ డిమాండ్ చేస్తున్నారు.మరి జిల్లా స్థాయి అధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో ఇక వేచి చూడాలి.

# ప్రజా పాలనలో అరెస్టులు న్యాయమా..?

- నిరుద్యోగుల హామీలు నెరవేర్చకపోతే ఊరుకోం
- కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షులు బైరపాక ప్రశాంత్




సీకే న్యూస్ : హనుమకొండ జిల్లాలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ అధ్యక్షతన బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ... శనివారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని, చెప్పుకుంటూ, బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులను అరెస్టులు చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన దాన్ని ఖండిస్తున్నామని అన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్, గ్రూప్ - 2, రెండుకు, గ్రూప్- 3 మూడు వేలకు ఉద్యోగాలు పెంచుతామన్న హామీ ఏమైందని, నిరుద్యోగ సమస్యలు తుంగలో తొక్కినందుకు గాను ముఖ్యమంత్రిని సమాధానం చెప్పాలని అంటే అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఏ విధంగా అయితే పోరాటం చేసామో అదే తరహాలో నిరుద్యోగ యువత తరపున పోరాటం చేస్తామని, మరోవైపు విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజు దోపిడీకి పాల్పడుతున్నారని వాటిని అరికట్టడానికి ప్రభుత్వ విఫలమైందని,7000 కోట్ల పైన ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగులు నోటిఫికేషన్ లేక తీవ్ర మనోవేదన గురవుతున్నారని, నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని, గ్రూప్ -1 లో 1:100 నిష్పత్తితో అభ్యర్థులను ఎంపిక చేయాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి క్యాబినెట్ లోనే 25 వేల తో మెగా డీఎస్సీ నిర్ణయం తీసుకొని నోటిఫికేషన్ విడుదల చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు ఎక్కడున్నారని , జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు, యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలని, నిరుద్యోగులను నమ్మించి గొంతు కోశారని మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రజా, నిరుద్యోగ వ్యతిరేకత ఎదురుకొక తప్పదని, మీరిచ్చిన హామీలను నెరవేర్చమంటే ప్రశ్నించినటువంటి వారి గొంతులను నొక్కుతూ, అక్రమ అరెస్టులు చేస్తూ,విద్యార్థులను తీవ్రంగా వేధిస్తుంది.ఇప్పటికైనా స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మెల్యేలు,మంత్రులు నిరుద్యోగుల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శించాలని, ఉద్యోగ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు కంజర్ల మనోజ్ కుమార్, అర్బన్, రూరల్ కోఆర్డినేటర్స్ లంక రాజ్ గోపాల్ ,గంద్రకోట రాకేష్ యాదవ్, పిల్లల నాగరాజ్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, టీజెఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పబ్బోజ్ శ్రీకాంత్ చారి, తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
సోమవారం | తెలంగాణ
1 జూలై 2024
cknews@gmail.com

Follow: @cknews



చురుకైన వాణీ కపూర్ తన గ్లామర్‌తో ప్రజలను ఆశ్చర్యపరిచింది!

# అక్కలా చెల్లి ఒళ్లు వొంచదా?



బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ ఫిటెనెస్ విషయంలో ఎంత కేరింగ్ తీసుకుంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. డే లో కొంత సమయాన్నిఫిట్ నెస్ కోసం కేటాయిస్తుంది. ఉదయాన్ని జిమ్ కి వెళ్లడం.. అవసరం మేర హెవీ వెయిట్స్ ఎత్తడం.. యోగాసనాలు తప్పనిసరిగా భావిస్తుంది. డైట్ విషయంలోనూ అంతే స్ట్రిక్ట్ గా ఉంటుంది. రోజువారీ వ్యాయామాల్లో కార్డియో స్ట్రెంత్ ట్రైనింగ్ యోగా ఉంటాయి. ఉదయం ముందుగా రన్నింగ్.. సైక్లింగ్ లేదా డ్యాన్స్‌తో 45 నిమిషాల కార్డియో సెషన్ ఉంటుంది.స్క్వాట్స్.. పుషప్స్.. లంగెస్.. వెయిట్ లిఫ్టింగ్ తదితర వ్యాయామాలు చేస్తుంది. అటుపై కొంత సమయం యోగాకి కేటాయిస్తుంది. ఒత్తిడిని అధిగ మించేదుకు ధ్యానం చేస్తుంది. ఇలా తన ఫిట్ నెస్ కి సంబంధించి రోజుకో రకమైన సెషన్ అనుసరిస్తుంది. మరి సిస్టర్ కం కాంబోయే హీరోయిన్ ఖుషీ కపూర్ ఫిట్ నెస్ విషయంలో ఎలా ఉంటుంది? అక్క లా చెల్లి కూడా అంతే కమిట్ మెంట్ తో వ్యవహరిస్తుందా? లేకపోతే ఏదో చేసాం? అంటే చేసాం అన్నట్లు వ్యవహరిస్తుందా? అంటే రెండవదాన్ని ఖాయం చేసుకోవాలేమో అనిపిస్తుంది. ఖుషీ కపూర్ అక్కలా సిన్సియర్ కాదుట. జిమ్ములు..యోగాలు అంటే గిట్టవని కాదు గానీ....చాలా తక్కువ సమయమే వాటి కోసం కేటాయిస్తుందిట. అవసరమైన కొన్ని ఎక్సర్ సైజులు తప్ప ఒళ్లు హూనం అయ్యేలా ఎక్సర సైజ్ లుచేయదట. ముఖ్యమైన పనులు గట్రా ఉంటే ఆ రోజు సెషన్ లేనట్లేనంట. అయితే డైట్ విషయంలో మాత్రం చాలా సీరియస్ గా ఉంటుందిట. ఏది పడితే అది అస్సలు తినదుట. కేవలం విటమిన్లు, పోషకాలు, పీచుపదార్థాలతో ఆరోగ్యకరమైన, సమతుల ఆహారం మాత్రమే తీసుకుం టుందిట. ఉదయం బ్రేక్ పాస్ట్ అంటూ ఏది ఉండదట. కొన్ని రకాల లైట్ మొలకాలు లాంటివి తీసుకుని మధ్యాహ్నం లంచ్ చేస్తుందిట. తాను సన్నగా ఉండటానికి కారణంగా ఈ రకమైన డైట్ ఫాలో అవ్వడమే అంటోంది. పరిమితంగా పుడ్ తీసుకుంటే అరోగ్య సమస్యలు రావు అంటోంది. అయితే తీసుకునే ఆ పుడ్ లో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకోమంటోంది.



కృతి సనన్ ఫ్యాషన్ గాంభీర్యం మరియు టైమ్‌లెస్ స్టైల్

# మైండ్ బ్లాక్ చేసిన మంచు లక్ష్మి



మంచు లక్ష్మి తెలుగు చిత్రసీమలో ప్రముఖ నటి, నిర్మాత, బుల్లితెర హోస్ట్. ఆల్ రౌండర్ నైపుణ్యంతో మంచు ఫ్యామిలీకే వన్నె తెచ్చిన మహిళ. ఇటీవల మంచు లక్ష్మి సోషల్ మీడియాల్లోను స్పీడ్ గా ఉన్నారు. రెగ్యులర్ గా ఇంటర్నెట్ లో అబ్బురపరిచే ఫోటోషూట్లను షేర్ చేస్తుంటే, వాటిని అభిమానులు జోరుగా వైరల్ చేస్తున్నారు. ఇటీవలే తెల్ల చీరలో ఎంతో అందంగా కనిపించిన ఫోటోలను షేర్ చేసిన లక్ష్మి మంచు ఇంతలోనే ఈరోజు పూర్తి కాంట్రాస్టుగా కొత్త లుక్ తో ప్రత్యక్షమైంది. ఈ లుక్ కి ఇన్ స్టా హీటెక్కుతోంది. లక్ష్మీ లుక్ సంథింగ్ స్పెషల్ గా ఆకర్షిస్తోంది. బ్రౌన్ లిప్ షేడ్, పింక్-టింటెడ్ చిక్స్, కాజల్ మాస్కరా లాడెన్ కనురెప్పలతో అందమైన మేకప్ లుక్ లో మంచు లక్ష్మి కనిపించింది. లక్ష్మి మంచు శరీరంపై అక్కడక్కడా టాటూలు ఎంతో అందంగా ఒద్దికగా ఒదిగిపోయి కనిపిస్తున్నాయి. ముఖ్యంగా లక్ష్మీ మంచు బోల్డ్ లుక్ ని చూడగానే ఫ్యాన్స్ మైండ్ బ్లాక్ అయిందంటూ కామెంట్ చేస్తున్నారు. లక్ష్మీ మంచు ఇన్నర్ ని ధరించి స్వేచ్ఛగా అందాలను ఎలివేట్ చేసిన తీరుకు మంత్ర ముగ్ధులు అయిపోతున్నారు. ఆ మెడలో ధరించిన హెవీ వర్క్ డిజైనర్ హారం తనలో హాట్ కంటెంట్ ని పదింతలు పెంచింది. యాన్ ఓడే టు ది ఆస్కార్స్ అనే ట్యాగ్ తో ఈ ఫోటోషూట్ ని షేర్ చేసింది. మంచు లక్ష్మి మునుపెన్నడూ చూడనంత హాట్ గా కనిపిస్తోంది అంటూ అభిమానులు దీనికి కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. నిజానికి హాలీవుడ్ లో నటిగా కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్ కి వచ్చిన లక్ష్మీ మంచు కెరీర్ లో కొన్ని ఫైనెస్ట్ క్యారెక్టర్లతో హృదయాలను గెలుచుకున్నారు. ఇటీవల హాలీవుడ్ కి మళ్లీ వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని గుసగుసలు వినిపించాయి. రాజ్ అండ్ డీకే లాంటి ప్రతిభావంతులు లక్ష్మీ మంచులోని ట్యాలెంటును భవిష్యత్ లో సద్వినియోగం చేసేందుకు ఆస్కారం ఉందని, వెబ్ సిరీస్ లలో నటించేందుకు ఛాన్సుందని కూడా నెటిజనుల్లో చర్చ సాగింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. పిట్టకథలు, మాన్ స్టర్ లాంటి సినిమాల తర్వాత లక్ష్మి మంచు పెద్ద తెరపై కనిపించలేదు. తదుపరి తన ప్రణాళికలు ఏమిటన్నది కూడా వెల్లడి కావాల్సి ఉంది.